Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం, నవంబర్ 02, 2025 | సంపుటి - 20 | సంచిక 49 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఆపరేషన్‌సిందూర్‌2.0కు
# సిద్ధంగా ఉన్నాం



● పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

భోపాల్ : అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు.

2



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

హైదరాబాద్ : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు.

తరువాయి 2లో

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక
# కట్ చేయడం ఖాయం

## అహానాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన

- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ : అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా రని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి

తరువాయి 2లో



2

కాశీబుగ్గ ఘటనపై
## ప్రధాని దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



2

ఇందిరమ్మ ఇల్లు పేదవారి
ఆత్మగౌరవానికి
## ప్రతీక

గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

# కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా



- దేశానికి గౌరవం తెచ్చన ఘనత నాది
- నిజాలు తెలుసుకోకుండా విమర్శలా : అజారుద్దీన్

*కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించు కోలేనని చెప్పకొచ్చారు. తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు.*

హైదరాబాద్ : శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు.దేశ గొప్పతనాన్ని ప్రపంపచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను ర్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియ జేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని

తరువాయి 2లో



దారిద్ర్య రహిత
# రాష్ట్రంగా కేరళ

## అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన

- వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్

తిరువనంతపురం : దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు.

తరువాయి 2లో



2

## కెటిఆర్‌వి అహంకారపూరిత వ్యాఖ్యలు

- ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి
- అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం
- జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం
- మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా

వేంకటేశ్వరాలయంలో
# తొక్కిసలాట

## 9మంది మృతి.. పలువురికి గాయాలు

- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు




శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు.

తరువాయి 2లో

వైకాపా ఓ పెద్ద
# ఫేక్ పార్టీ

- వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణలో చంద్రబాబు



సత్యసాయి : వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

తరువాయి 2లో



2

పాక్‌కు అనుకూలంగా
## సిఎం వ్యాఖ్యలు

- కాంగ్రెస్‌ది ముందునుంచీ ఇదే ధోరణి
- ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ : పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

అహనా పెళ్ళంట సీన్
# బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళ భోగం
- బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్

హైదరాబాద్ : అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు.

తరువాయి 2లో



# దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ

ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పరుచుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశ మైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ పక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతీశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. ఃష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు.

# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్ధంగా ఉన్నాం

ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## కెటిఆర్‌వి అహంకారపూరిత వ్యాఖ్యలు

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట

ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# కిషన్ రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం

## ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిజామాబాద్,నవంబర్ 1 : నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం మిట్టాపూర్ శివారులో గుర్తుతెలియని మహిళ దారుణ హత్యకు గురైంది. మృతదేహానికి తల లేదు, చేతుల వేళ్లు సగం వరకు తెగి ఉన్నాయి. మహిళ మృతదేహాన్ని బాసర ప్రధాన రహదారి పక్కన స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు సంఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మహిళ వయసు 30 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహం వివస్త్రగా ఉండటంతో అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. వేరే ప్రాంతంలో చంపి ఇక్కడ పడేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని పోలీసు కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లె కుసుమం... ఆటల్లో ఆణిముత్యం

**జిల్లా స్థాయి అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్.**

**పల్లె నుండి మెరిసిన ప్రతిభ.**

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక.**

**పలువురి అభినందనలు.**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన వేల్పుల అక్షయ వెయిట్ లిఫ్టింగ్ అండర్ 19 జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. నేటి పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలంటే కేవలం చదువు మాత్రమే కాదు క్రీడల్లో కూడా రాణిస్తేనే నిలబడగలుగుతాం అని నిరూపించింది ఈ పల్లె కుసుమం. బురదనుండే కమలం వికసిస్తుందన్న విధంగా తన ఊరి పేరును రాష్ట్రస్థాయిలో కూడా ఎగరేయనున్నది. ఓదెల మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షయ తన ప్రతిభను జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో చూపించి బంగారు పథకాన్ని సాధించడంతో త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. అక్షయ ప్రతిభను గుర్తించిన పి ఈ టి మాస్టారు కుమారస్వామి వెయిట్ లిఫ్టింగ్ లో ప్రత్యేక శిక్షణను ఇవ్వడంతో సునాయాసంగా జిల్లా స్థాయిలో బంగారు పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఓదెల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి శ్రీనివాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పలువురు అక్షయను అభినందించారు. త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా బంగారు పథకాన్ని సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

**న్యాయమూర్తి యేగి జానకి.**



ధర్మపురి, అక్టోబర్ 2, (ది క్రైమ్ న్యూస్) : స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి అన్నారు. శనివారం కోర్టు లో న్యాయవాదులు పోలీస్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి జానకి మాట్లాడుతూ రాజీమార్గమే రాజ మార్గం అని ఈ నెల 15 శనివారం రోజున స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నాం అని తెలిపారు. కక్షిదారులకు ఇదొక సువర్ణావకాశం అని కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందని న్యాయమూర్తి యేగి జానకి పేర్కొన్నారు. సివిల్ కేసులు, వివాహ సంబంధిత కేసులు, మోటార్ ప్రమాద క్లెయిములు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దుమ్మెన శ్రీనివాస్, రౌతు రాజేష్, జాజాల రమేష్, కలమడుగు కీర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగపేటలో అర్ధరాత్రి ధాన్యం దొంగలు.....!

మానకొండూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్): రాష్ట్రంలో ఓ వైపు మొంతా తుఫాన్ వల్ల చేతికొచ్చిన పంట నేలపాలై రైతన్నలు గుండెలవిసేలా విలపిస్తుంటే మరో వైపు ఒళ్ళువంచి పనిచేయడం చేతకాని సోమరిపోతులు రైతులు కష్టపడి పండించి ఆరబోసుకున్న ద్యాన్యాన్ని ఎత్తుకెళ్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగపేటలో గురువారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులు వరిదాన్యాన్ని ఎత్తుకెళ్ళేందుకు యత్నించారు. రంగపేటకు చెందిన రైతు గోపు శ్రీనివాస్ రెడ్డి(48),మరో రైతు చల్లా రాజిరెడ్డి తమ పొలంలో పండించిన వరి దాన్యాన్ని పోచంపల్లి స్టేజి వద్ద గల ఐకేపి కేంద్రంలో పోశారు. ధాన్యం వద్ద రాత్రిపూట రైతులిద్దరూ కాపలా ఉండగా గురువారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులు ధాన్యాన్ని సంచుల్లో నింపి ఆటోలో పెడుతుండగా శ్రీనివాస్ రెడ్డిని గమనించిన ఇద్దరూ ఆటోను వదిలి పారిపోయేందుకు యత్నించారు. శ్రీనివాస్ రెడ్డి ఇద్దరినీ పట్టుకునే క్రమంలో ఒకరు పారిపోగా మరో వ్యక్తి పట్టుబడ్డాడు. శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు మానకొండూర్ కు చెందిన షాబాజుద్దీన్ తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బొలిమాల సంజీవ్ తెలిపారు.

## దళిత ఆత్మగౌరవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు




ఎండపల్లి, నవంబర్ 01(ది క్రైమ్ న్యూస్): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆత్మగౌరవం విషయంలో రాజీ పడడం అంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడి దేశంలోనే దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని ఇది దేశ ప్రజాస్వామ్యత విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తి పై దాడి జరిగినట్లేనని చెన్న కుమారస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుల.



పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ ఈరోజు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామానికి చెందిన ఆదివాకుల కొమురయ్య చిన్న కూతురు వివాహ వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి, సమ్మయ్య, పిట్టల కొమురయ్య, పిట్టల రామయ్య, వేల్పుల ఐలయ్య, పిట్టల స్వామి తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 15 న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహణ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

**కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి**

**3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు**

**స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా జడ్జి**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని , రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఇంటి గొడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




కమలాపూర్ ( ది క్రైమ్ న్యూస్) : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఈ వర్షాల వలన రైతులు కోసిన పంట ధాన్యం మరియు పత్తి పూర్తిగా దెబ్బతిందని తడిసిన ధాన్యం తాలుతేమా లేకుండా కొనుగోలు చేయాలని వరి పత్తి మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తడిసిన నల్ల వరీ ధాన్యాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని, పాడి మ్యాచర్ 17నుండి 25వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ జెడ్పీటీసీ వలిగే సాంబారావు, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, జెట్టి సారంగపాణి, చెరుపల్లి రతన్ నాసాని రాజు సముద్రాల మొగిలి ఆకినపల్లి రవీందర్ పెండ్యాల తిరుపతిరెడ్డి చేరాల రాంబాబు వెలగం రాజు గోల్కొండ శ్రీకాంత్ ఇనుదాల రవి బేతీ మల్లయ్య లకిడి కిష్టయ్య లో పాల్గొన్నారు

## దెబ్బతిన్న రోడ్లను, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్: మహబూబాబాద్ జిల్లాలో మొంతా తుఫాను వల్ల కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామ పరిధి మిరపకుంట, కొమ్మనపల్లి తండా పంచాయతీరాజ్ రోడ్లను అమ్మాపురం ఆర్ అండ్ బి రోడ్లను, వెలికట్ట వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మొంత తుఫాను ప్రభావానికి మండలంలోని దెబ్బతిన్న రోడ్ల యొక్క పరిస్థితిని ఇంజనీరింగ్ రెవిన్యూ అధికారులు తెలియజేయగా అట్టి నివేదికలను పరిశీలించారు. ప్రజా రవాణాకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెలికట్ట వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు మౌలిక సదుపాయాలను, అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని అన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట రెవిన్యూ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ నారాయణ హైస్కూల్‌లో లెడ్ కాన్ఫరెన్స్





కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 1(క్రైమ్ న్యూస్) : కరీంనగర్ పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన నారాయణ హైస్కూల్లో విద్యా సంవత్సరంలోని టర్మ్ -1 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీత విద్యకు నూతన నాందిగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది, ఏటీఎం అన్నం చైతన్య రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రోగ్రాం ని ప్రారంభించారు అనంతరం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ప్రాముఖ్యతని ప్రిన్సిపల్ ఎల్లాల భాస్కర్ రెడ్డి వివరిస్తూ విద్యార్థులు టర్మ్-1 లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో వారి యొక్క చదువు సాధనను తామే ప్రదర్శించే కార్యక్రమంగా పేర్కొన్నారు. అంతేకాకుండా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే ఈ ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని మరియు భవిష్యత్తులో సమాజంలో ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారి యొక్క అవగాహన,ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్.. ప్రెసెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు, అంతేకాకుండా నారాయణ స్కూల్ లో జరిగే ఇటువంటి ఆవిష్కరణత్మక కార్యక్రమాలు తమ పిల్లలలో మెరుగుపడుతున్న విద్యాభివృద్ధికి ఇది ఒక శాస్త్రీయ నిదర్శనంగా నిలుస్తుందని మేధావి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు నారాయణ విద్యా సంస్థలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ నారాయణ విద్యాసంస్థల యొక్క జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి కోఆర్డినేటర్ రవళి వైస్ ప్రిన్సిపల్ శిరీష,శ్వేత, ఏడి సంపత్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలి



మానకొండూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం మండల బిజెపి నాయకులు నిరసన తెలిపి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అకాల వర్షాలకు మంత్రుల నియోజక వర్గాల్లోనే కాక నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు 25వేల సహాయాన్ని అందించి ఆదుకోవాలని, తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో రైతులతో ఉద్యమాలు తప్పవని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాయకులు కంది రాజి రెడ్డి, రాపాక ప్రవీణ్, అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి, కత్తి ప్రభాకర్ గౌడ్,మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలు ప్రజా ఉద్యమాలను ఆపలేవు

**రాయికంటి శ్రీనివాస్**

మానకొండూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్యా ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని, హత్యా రాజకీయాలు ప్రజా ఉద్యమాలను ఆపలేవంటూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. అనేక ప్రజా, రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించి, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,రెండు సార్లు పాతర్లపాడు పంచాయతీ ప్రెసిడెంట్ గా పనిచేసిన రామారావును రాజకీయంగా ఎదుర్కోలేకే కాంగ్రెస్ గుండాలు కిరాయి గుండాలతో హత్య చేయించారని ఆరోపించారు. రామారావు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని మృతికి సంతాపాన్ని తెలుపుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు రాయికంటి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని లబ్ధిదారుల నిరసన

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : గత 6 నెలలుగా సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు నిరసన తెలుపుతుంటే పేద మహిళల ఆవేదన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పట్టదా....? దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని చెప్పిన మాటలు నీటి మూటలేనా...? అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎండి యాకూబ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వ%శీ% పంచకుండా ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిందని వారిని చిత్తుచిత్తుగా ఓడించి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా గద్దెనెక్కి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇండ్లు పంచకుండా కాలయాపన చేయడమేంటని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించేదాకా నేను మహిళను మహిళల పట్ల అంకితభావంతో ఉంటా మహిళల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని విమర్శించారు. సేవ చేస్తారని సంకల్పంతో మాత్రమే ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని మహిళలు ఆరు నెలలుగా నిరసనలు ధర్నాలు వినతి పత్రాలు సమర్పిస్తున్న కూడా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చెవు మీద పేర్లు పారినట్టుగా కూడా లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇండ్లు పంచాలని నిరసన చేస్తున్న మహిళల వద్దకు వచ్చి స్థానిక ఎమ్మెల్యే హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లు లేని నిరుపేద మహిళలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి నెల్లికుదురు మండలం సిఐటియు కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, భవాని, షమీనా, అమీనా, అరుణ, రేణుక, నాగమణి, రాధా, గడ్డల సాయిలు, మంజుల, నరేష్, అఖిల్, భరత్, సభ్యులు రేవూరి శీను, పల్లె పద్మ, రమణమ్మ, పుల్లయ్య, చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ..



జమ్మికుంట నవంబర్ 1 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా లేబర్ రూమును,వార్డులను, సోనోగ్రఫీ రూమును, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలోనే స్కానింగ్,ఎక్స్ రే తీయించాలని,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడిటి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు , పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న తుమ్మనపల్లి శ్రీనివాసరావు



తిమ్మాపూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునురుకు చెందిన గోపు చంద్రశేఖర్ రెడ్డి –సాహితిల వివాహన్ని ఇరు కుటుంబాల పెద్దలు కరీంనగర్ పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్ లో శనివారం అంగరంగ వైభవంగా జరిపించారు. మండల మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

## 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహణ

## ఉత్సవాల నిర్వహణకు మంత్రులతో కమిటీ

## సిఎం చంద్రబాబు వెల్లడి

సత్యసాయి జిల్లా,నవంబర్ 1 : సత్యసాయి శతజయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో తన దగ్గర మాట తీసుకున్నారని గుర్తుచేశారు. ఎల్ అండ్ టీ ద్వారా తాను గతంలో ఆ పనులు చేయించానని... కానీ ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆ పనులని ఎందుకు నిలిపేశారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ఈ నెల13వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ వైభవంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ప్రకటించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో ఓ కమిటీ వేశామని తెలిపారు. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ.. గుజరాత్ రాష్ట్రంలో గడచిన 25 ఏళ్లుగా అధికారంలో ఉందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. ఏపీలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శనివారం) సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. చిత్తూరు మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో నిన్ననే కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారు తప్పించు కోలేరనడానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. అతి దారుణంగా మేయర్ కార్యాలయంలోనే ఆ దంపతుల్ని హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో తాము అభివృద్ధి చేసిన వాటిని గత పాలకులు విధ్వంసం చేశారన్ని ÷ర్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ వచ్చి వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చేసిన పనులని విధ్వంసం చేస్తే.. మళ్లీ వాటినే పునరుద్ధరించటం చాలా కష్టతరం అవుతుందని వెల్లడించారు. ప్రజలంతా ఆలోచించి తమ ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# బాపురావుకు మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మానకొండూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ననుమాల బాపురావు తండ్రి మాజీ సొసైటీ డైరెక్టర్ ననుమాల లక్ష్మయ్య ఇటీవల మరణించగా మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం బాపురావును పరామర్శించి ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ననుమాల శ్రీనివాస్, కనకం కుమార్, బాకారపు సమ్మయ్య, దూలం వీరస్వామి గౌడ్, బొంగోని సునీల్ గౌడ్, మాషం రామకృష్ణ, బాకారపు రమేష్, చలిగంటి ఓదెలు తదితరులు బాపురావును పరామర్శించిన వారిలో ఉన్నారు.

# దేశ బలోపేతానికి యమువతదే బాధ్యత

## వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు

కడప,నవంబర్ 1 : నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిమ్మాపూర్, నవంబర్ 1(ది క్రైమ్ న్యూస్):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని 11కెవి ఎక్స్ప్రెస్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున నేడు ఉదయం8 నుండి11గంటల వరకు మండలకేంద్రంలోని చైతన్య కళాశాల, సెయింట్ ఆంథోనీ పాఠశాల, పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర రైస్ మిల్, శ్రీ హోమ్స్, శంకర్ హోమ్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునని ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా అలుగునూర్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# పారుపల్లి పెద్ద చెరువు తూము వద్ద బుంగ.

ముత్తారం.నవంబర్.01.(ది క్రైమ్ న్యూస్):ముత్తారం మండలం పారుపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువుకు చెందిన చిన్న తూములో బుంగ ఏర్పడింది.దీంతో చెరువు తెగిపోతుందేమోనన్న భయంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల భారీ వర్షాల కారణంగా చెరువులోకి వరద నీరు చేరి తూము వరకు నిండడంతో బుంగ మరింత విస్తరించే ప్రమాదం ఉందని చెబుతున్నారు.వర్షం పడితే చెరువులోని నీరు మొత్తం బుంగ ద్వారా వృథాగా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం కేవలం చుట్టుపక్కల చూసి వెళ్లిపోతున్నారని ఎటువంటి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు విమర్శించారు.నీరు వృథా కాకముందే తక్షణమే అధికారులు స్పందించి బుంగను పూడ్చి చెరువును రక్షించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కృత్రిమ మేథ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

## మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు

## రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు

## అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం

## విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ

అమరావతి,నవంబర్ 1 : కృత్రిమ మేథ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేథ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷–డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను నియంత్రించటం కష్టమైందన్నారు.



విశ్వజి

# రాత్రి పూట నిద్రించడానికి ముందు బాదంపప్పును తిని పాలను తాగండి..



ఎన్నో లాభాలు ఉంటాయి..! ఆరోగ్యకరమైన పోషకాహారాల్లో బాదంపప్పులు ఎల్లప్పుడూ ముందుంటాయి. ఆరోగ్యకరమైన ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చే పేర్లలో బాదంపప్పు కూడా ఒకటి. బాదంపప్పు అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పప్పును రోజూ తింటుంటే అనేక లాభాలను అందిస్తుంది. ఈ క్రమంలోనే బాదంపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే బాదంపప్పును రాత్రి పూట నిద్రకు ముందు తింటే ఎంతగానో మేలు జరుగుతుంది. ముఖ్యంగా 7 లేదా 8 బాదంపప్పులు రాత్రి పూట నిద్రకు ముందు తినాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మానసిక ఆరోగ్యానికి.. రోజూ రాత్రి పూట బాదంపప్పును తిని పాలను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బాదంపప్పు తిని పాలను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీని వల్ల నిద్రకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఉంటుంది.

ఎముకల దృఢత్వానికి..

బాదంపప్పులను తిని పాలను తాగితే శరీరంలో మెలటోనిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ రెండింటిలోనూ క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. కనుక ఈ రెండింటినీ రోజూ తీసుకుంటే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు నిర్మాణమవుతాయి. దంతాల నొప్పి తగ్గిపోతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

గుండె ఆరోగ్యానికి..

ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకుంటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. వీటి వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట నిద్రించడానికి కనీసం 30 నిమిషాల ముందు బాదంపప్పును తిని అనంతరం పాలను తాగాల్సి ఉంటుంది. పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలను తాగవచ్చు. గేద పాల కన్నా ఆవు పాలను ఇలా తాగుతుంటే ఇంకా ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా బాదంపప్పు, పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!

కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచిది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్ధక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచింది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచింది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచింది. గుండె సమస్యలు, హైబీపీ ఉన్నవారు సైతం వైద్యుల సూచనలతోనే వినియోగించాలి. ఇక, రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు.. టైపా యిడ్ వంటివి వచ్చిన వారు సైతం కోడి గుడ్డు తినే విషయంలో వైద్యుల సూచన తీసుకోవాలి.

## కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలు అసలే తినొద్దు!



శరీరంలో మూత్రపిండాలు అత్యంత ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి, వ్యర్థపదార్థాలను మూత్ర రూపంలో బయటకు పంపిస్తూ ఉంటాయి. శరీరంలో ద్రవాల సమతుల్యతను, రక్తపోటును నియంత్రిస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తాయి. అటువంటి మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో మూత్రపిండాల వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. మూత్రపిండాల ఆరోగ్యం కోసం మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి. మన మూత్రపిండాలను ప్రభావితం చేసే వాటిలో, మూత్రపిండాలను పాడు చేసే ఆహారాలలో ఫాస్ట్ ఫుడ్స్ ఒకటి. మూత్రపిండ ఆరోగ్య నిపుణులు ఫాస్ట్ ఫుడ్స్ మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయని హెచ్చరిస్తున్నారు. బయట విపరీతంగా ఫాస్ట్ ఫుడ్స్ తినడం మూత్రపిండ సంబంధిత ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నదని చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు ఈ పెరుగుతున్న సమస్యను ఎదుర్కొనేందుకు ప్రజల అవగాహన మరియు ఆహార మార్పుల అవసరాన్ని నిపుణులు పదే పదే గుర్తు చేస్తున్నారు. మన శరీరంలో బయట తినే ఫాస్ట్ ఫుడ్స్ అనారోగ్యకరమైన కొవ్వులను, చక్కెరలను చేరుస్తాయని, ఇవి మూత్రపిండాల పనితీరుకు హాని చేస్తాయని చెబుతున్నారు. నూడిల్స్ ,ఎగ్ ఫ్రైడ్ రైస్, చికెన్ ఫ్రైడ్ రైస్, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్రాసెస్ చేసిన మీట్ వంటివి ఎక్కువ తినడం కిడ్నీల ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలకు చెప్పండి నో.. బయట స్ట్రీట్ ఫుడ్స్‌లో ఉపయోగించే ఆయిల్ కూడా మన శరీర ఆరోగ్యాన్ని పాడుచేసి కిడ్నీల పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యం కోసం ఫాస్ట్ ఫుడ్స్ కు, ప్రాసెస్ చేసిన ఫుడ్స్ కు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్స్ లో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి మరియు మధుమేహానికి దారితీయవచ్చు. ఇవి కిడ్నీ వ్యాధికి ప్రధాన కారణంగా మారింది. కిడ్నీల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త చూపిస్తుంది... మూత్రపిండాల ఆరోగ్యం కోసం రోజువారి ఆహారంలో పండ్లు, కూరగాయలు మరియు చిరు ధాన్యాలను చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ద్వారా మూత్రపిండాలను పరిరక్షించుకోవచ్చు అని సూచిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యం విషయంలో అసలే నిర్లక్ష్యం మంచిది కాదని అంటున్నారు.

# మార్కెట్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 158 పెరిగిన సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. ఇరాన్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ వార్తలు మార్కెట్‌కు మద్దతునిచ్చాయి. సెన్సెక్స్ 158 పాయింట్లు పెరగగా, నిఫ్టీ 25వేల పాయింట్ల మార్క్‌కు ఎగువన ముగిసింది. చివరలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 82,534.61 పాయింట్ల వద్ద లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 81,900.12 పాయింట్ల కనిష్టానికి తగ్గిన సెన్సెక్స్.. 83,018.16 గరిష్టంగా పాయింట్లకు పెరిగింది. చివరకు 158.32 పాయింట్ల నష్టంతో 82,055.11 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 72.45 పాయింట్లు పెరిగి 25,044.35 పాయింట్లకు చేరుకుంది. నిఫ్టీలో జియో ఫైనాన్సియల్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, గ్రాసిమ్, కొటక్ మహీంద్రా, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ అత్యధిక లాభాలను ఆర్జించాయి. ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ట్రెంట్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, మారుతి సుజూకీ, హెచ్‌టీసీ, భారత్ ఎలక్ట్రికల్ నష్టాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే పీఎస్‌యూ బ్యాంక్ 1.5 శాతం లాభపడగా.. నిఫ్టీ మెటల్ ఒకశాతం శాతం పెరిగింది. నిఫ్టీ బ్యాంక్, ఆటో, ప్రైవేట్ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ కూడా 0.7 శాతం పెరిగాయి. నిఫ్టీ మీడియా ఒకశాతం శాతం పడిపోయాయి.

## వరుసగా రెండోసారి.. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల పెంపు..!



ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధర దాదాపు ఒక శాతం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా నెలవారీ సమీక్షలో భాగంగా చమురు కంపెనీలు ఏపీఎఫ్ ధరలను సవరించాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు మార్కెటింగ్ కంపెనీల ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీలో ఏటీఎఫ్ ధర 0.8 శాతం పెరిగి కిలోలీటర్‌కు రూ.94,543.02కి చేరుకుంది. జెట్ ఇంధన ధరలు పెరుగడం ఇది వరుసగా రెండోసారి. గత నెల అక్టోబర్ 1న ఏటీఎఫ్ ధరలు దాదాపుగా రూ.3,052 పెరిగాయి. అంతకు ముందు సెప్టెంబర్‌లో కిలోలీటర్‌కు రూ.1,308.41 తగ్గింది. ఏటీఎఫ్ ధరల పెరుగుదలతో విమానయాన సంస్థలపై భారం పడనున్నది. వీటి నిర్వహణ ఖర్చుల్లో ఇంధనానికే దాదాపు 40శాతం ఉంటుంది. ఇక ముంబయిలో ఏటీఎఫ్ ధర కిలోలీటరుకు రూ.87,714.39 నుంచి 88,44.87కి చేరింది. వ్యాట్‌ను బట్టి నగరాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయి. ఇదిలా ఉండగా.. చమురు కంపెనీలు వాణిజ్య సిలిండర్ ధరలను తగ్గించాయి. 19 కిలోల ఎల్‌పీసీ సిలిండర్ ధర రూ.5 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వరంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. తగ్గిన ధరలు నేటి నుంచి అమలులోకి వస్తాయని కంపెనీ తెలిపాయి. ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,590.50 ఉంది. గతంలో ఇది రూ.1,595.50గా ఉండేది. ఇక కోల్‌కతాలో రూ.1,694, ముంబైలో రూ.1,542, చెన్నైలో రూ.1,750, హైదరాబాద్‌లో రూ.1,812.50గా ఉంది. అయితే, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య కొనసాగుతున్నాయి.

## హౌజింగ్ సేల్స్ ధమాల్..

### ఈ ఏప్రిల్-జూన్‌లో లక్ష యూనిట్లకు దిగువనే అమ్మకాలు?: ప్రాప్‌ఈక్విటీ

### హైదరాబాద్‌లో 20 శాతం పతనం?

న్యూఢిల్లీ : దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ఇండ్ల అమ్మకాలు ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో అంతంతమాత్రంగానే ఉంటాయని ప్రాప్‌ఈక్విటీ అంచనా వేసింది. తాజా వివరాల ప్రకారం ఈసారి ఓవరాల్‌గా 94,864 యూనిట్ల విక్రయాలకే పరిమితం కావచ్చని తేలింది. గత ఏడాది ఏప్రిల్–జూన్‌లో 1,16,432 యూనిట్ల విక్రయాలు జరుగగా, దానితో పోల్చితే ఇప్పుడు 19 శాతం తగ్గుతాయని తేటతెల్లమవుతున్నది. ఇదే నిజమైతే.. ఒక త్రైమాసికంలో లక్ష ఇండ్లు కూడా అమ్ముడుపోని పరిస్థితి రావడం 14 త్రైమాసికాల్లో ఇదే తొలిసారి. 2021 జూలై–సెప్టెంబర్‌లో లక్షకు దిగువనే హౌజింగ్ సేల్స్ ఉన్నాయి. కాగా, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ–ఎన్సీఆర్, ముంబై, నవీ ముంబై, థానే, పుణె, కోల్‌కతా, చెన్నై నగరాల్లోని హౌజింగ్ సేల్స్‌పై ఈ సర్వే జరిగింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో 20 శాతం పడిపోయి 11,815కు పరిమితం కావచ్చని ప్రాప్‌ఈక్విటీ చెప్తున్నది. గత ఏడాది ఏప్రిల్–జూన్‌లో 14,704 యూనిట్ల సేల్స్ ఉన్నట్టు తెలిపింది. ఈ అంచనాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దీనికి కారణం మోదీ సర్కారేనని దుయ్యబట్టారు. ప్రజల జేబులను ఖాళీ చేశారని, ఇండ్లు కొనుక్కునే పరిస్థితి ఎక్కడుందని మండిపడ్డారు.

Crime News
దిక్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక


# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి

ఏల్చూరి సుబ్రహ్మణ్యం (ఆగష్టు 26, 1920 – ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రికేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వోద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయ లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయా గరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్ధులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. .'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బారావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులుగా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలో; బెల్లంకొండ రామదాసువి...చెరసాల, నా గీతం, ఈ రోజున; అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావే శాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొ న్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరద రాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యు దయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురించారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 – 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954–56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మిణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961–1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు.ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

# ప్లేట్లెట్స్... డేంజర్ బెల్స్

- రక్తకణాల తగ్గుదల.. రోగుల విలవిల- గ్రామాలను వణికిస్తున్న జ్వరాలు
- బ్లడ్ బ్యాంకుల్లో దొరకని పలకాలు- అవగాహన, అప్రమత్తత ఎంతో అవసరం





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** సీజనల్ జ్వరాలు జనాన్ని వణికిస్తున్నాయి. ఆస్పత్రులు విషజ్వర బాధితులతో నిండిపోతున్నా యి. వందలాది మంది డెంగీ, మలేరియా జ్వరాలతో రక్తకణాలు పడిపోయి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. సీజనల్ జ్వరా లు, ఒత్తిడితో కూడిన జీవన శైలి కారణంగా శరీరంలో ప్లేట్లెట్స్ తగ్గిపోతున్నాయి. బ్లడ్ బ్యాం కు సెంటర్లలో అవసరమైన రక్తపలకలు (ప్లేట్లె ట్స్) దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్లేట్లెట్స్, వాటి ప్రాధాన్యం, సమస్యలు అధికమించడానికి జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని ఆయా మండలాల్లో జ్వరాలతో ప్లేట్లెట్స్ తగ్గిన వారున్నారు. వీరికి దగ్గరలోని ప్రభుత్వ హస్పిటల్లలో రక్తకణాలు దొరకని పరిస్థితి ఉండడంతో బాధితులు పట్టణ ప్రాంతాలకు వెళ్ళి చికిత్స పొందుతున్నారు. ప్రయివేటు హస్పిటల్లలో ట్రీట్మెంట్ తీసుకోవడంతో వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. ప్రైవేటు హస్పిటల్ యాజమాన్యం రక్తకణాల పేరుతో అందినంత దండుకుంటున్నారు. దీంతో చాలా మంది నిరుపేదలు ఆర్థికంగా లేక అప్పులపాలవుతున్నారు.

### డెంగ్యూ అంటే ?

'ఏడేస్ ఏజిప్టి' అనే దోమ కాటు డెంగ్యూ కలిగించే వైరస్‌లను ఒక మనిషి నుండి ఇంకో మనిషికి వ్యాపింప చేస్తుంది. డెంగ్యూ అనేది దోమల వలన కలిగే ఒక వైరల్ ఇన్ఫెక్షన్. ఇది తీవ్రమైన చలి జ్వరం లేదా కొన్ని సార్లు తీవ్రమైన డెంగ్యూ అని చెప్పబడే ప్రాణాంతకమైన అవలక్షణాలను కలిగిస్తుంది. తీవ్రమైన డెంగ్యూను 'డెంగ్యూ హెమోరేజిక్ జ్వరం' అంటారు. దీనికి కారణం బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థలతో పాటు, రెండవ సారి లేదా తదుపరి డెంగ్యూ సంక్రమణ . డెంగ్యూ రావటానికి కారణమైన వైరస్లు నాలుగు రకాలు. ఇవి 'ఫ్లవి విరిడే' అనే కుటుంబానికి చెందినవి. వీటిలో ఏదైనా ఒక వైరస్ వల్ల డెంగ్యూ ఫీవర్ వచ్చినట్లయితే, జీవితాంతం ఆ వైరస్ని ఎదుర్కునే రోగనిరోధక శక్తి శరీరంలో అభివృద్ధి చెందుతుంది.

**డెంగ్యూ ఫీవర్ లక్షణాలు..**

ఈ వైరస్ సోకిన మొదటి 2 నుండి 4 రోజుల వరకు ఇది మన రక్తం ద్వారా శరీరమంతా వ్యాప్తి కొన్ని లక్షణాలను చూపుతుంది. ఆకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, తీవ్రమైన కీళ్ల మరియు కండరాల నొప్పి, అలసట, వికారం, వాంతు లు, శోషరస వ్యవస్థ చెడిపోవటం, రక్త ప్రసరణ వ్యవస్థ యొక్క వైఫల్యం, చర్మపు దద్దుర్లు ఇవి జ్వరం వచ్చిన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తా యి. స్వల్ప రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగు ళ్లలో రక్తస్రావం లాంటివి) రక్తంలోని ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోతుంది. చాలా మందిలో ఈ వ్యాధి యొక్క లక్షణాలు చాలా తేలిక పాటుగా ఉంటా యి. అది కేవలం మామూలు జ్వరం అని లేదా వేరే ఏదైనా ఇన్ఫెక్షన్ అని పొరపాటు పడే అవకాశాలు ఉంటాయి. 'డెంగ్యూ హెమోరేజిక్ జ్వ రం' పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చు. 'డెం గ్యూ షాక్ సిండ్రోమ్ (డీఎస్ఎస్) ' అని అంటారు.

**ప్లేట్లెట్స్ ఇలా తగ్గుతాయి...**

మనిషి రక్తంలో ఎర్ర, తెల్ల రక్తకణాలు ఎముకల్లో మూలగ నుంచి ఉత్పన్నమవుతాయి. మూలు గపై ప్రభావం చూపే వ్యాధులు సోకిన సమయం లో కణాల ఉత్పత్తి తగ్గుతాయి. మూలుగలో ఉత్పత్తి అయిన తెల్లరక్త కణాలు 7–30 రోజుల పాటు జీవించి ఉంటాయి. రక్తంలో వీటి సంఖ్య తగ్గితే వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ సమయంలో ఎలాంటి వ్యాధి వచ్చిన అదుపులోకి రావడానికి సమయం పడుతుంది.

- ★ ఎముకల్లో మూలుగపై తీవ్ర ప్రభావం చూపే మందులు వాడిన సమయంలో .
- ★ వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన సమయంలో
- ★ ఆటో ఇమ్యూన్ డిసీజెస్ తో
- ★హెచ్ఐవీ, పర్వోవైరస్, డెంగీ, హైపటైటీస్–సీ, సైటోమోగాలో వైరస్ సంక్రమించినప్పుడు..
- ★ కాన్సర్ చికిత్స కీమో థెరపీ..మద్యం దూరలవాట్లతో..

**ప్లేట్లెట్స్ పెరగాలంటే..**

- ★ బొప్పాయి ఆకు, గోదుమనారు, బీట్రూట్, కలబంద రసం తాగాలి.
- ★ విటమిన్–సీ, కే లభించే పండ్లు, ఆహార పదార్థాలు, గుమ్మడి కాయలు తీసుకోవాలి.
- ★ ముఖ్యంగా అడవి ఉసిరి మేలు చేస్తుంది.
- ★ ఎర్ర జామకాయలు తినాలి.
- ★ సరైన నిద్ర, వ్యాయామం అవసరం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

- ★ రక్తపోటు, చక్కెర వ్యాధులకు, గుడె జబ్బులకు మందులు వాడుతున్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించాలి.
- ★ పళ్లు శుభ్రం చేసే సమయంలో చిగుళ్ల నుంచి రక్తం కారకుండా చూసుకోవాలి.
- ★ మహిళలు నెలసరి సమయంలో జాగ్రత్తగా ఉండాలి. కామెర్లు, మూత్రపిండ వ్యాధితో బాధపడేవారు, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉన్న వారికి ప్రమాదం.
- ★ మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.
- ★ ప్రతి రోజు ఇంటిలోని చెత్తను డిస్పోజ్ చేయాలి.
- ★ ఎక్కడా చెత్త చేరకుండా చూసుకోవాలి.
- ★ చిన్న చిన్న తొట్లలో లేదా పాత్రలలో నీరు చేరకుండా చూసుకోవాలి.



**కావాల్సిన పదార్థాలు...** ధనియాల పొడి: 1/3 కప్పు , తామర గింజలు: 1/2 కప్పు , సార పలుకులు: 1 టేబుల్ స్పూను , యాలకులు: 1 టేబుల్ స్పూను , చక్కెర పొడి: రెండున్నర టేబుల్ స్పూన్లు , జీడిపప్పు: రెండున్నర టేబుల్ స్పూన్లు, కొబ్బరిపొడి: అరకప్పు, నెయ్యి: 3/4 కప్పు

**తయారు చేసే విధానం...**

ఒక గిన్నెలో నెయ్యి వేసి తామరగింజలు గోధుమ రంగులోకి మారేదాకా వేయించి పక్కనుంచాలి. తర్వాత మరో గిన్నెలో కాస్త నెయ్యి తీసుకొని, కొబ్బరిపొడి వేసి దోరగా వేయించుకోవాలి. తర్వాత జీడిపప్పులు, బాదం పప్పులు, సార పలుకులు వేసి బాగా వేయించాలి. పైనుంచి కొద్దిగా నెయ్యి వేయాలి. ధనియాల పొడి కూడా వేసి బాగా కలిపి మరో గిన్నెలోకి మార్చుకోవాలి. ఇందులో తామర గింజలు వేసి బాగా కలపాలి. పైనుంచి యాలకుల పొడి వేస్తే ధనియా పంజిరి సిద్ధమవుతుంది.


## ద్రాక్ష కారం



కావలసిన పదార్థాలు: ఎండుద్రాక్ష: ఒక కప్పు, నిమ్మకాయలు: రెండు, బెల్లం: చిన్న ముక్క (ఇష్టముంటే), ఎండు మిరపకాయలు: నాలుగైదు (పండు మిరపకాయలైనా సరే), ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు. ద్రాక్ష మెత్తబడ్డాక... నీళ్లలోంచి తీసి, మిరపకాయలతో కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు, రెండు నిమ్మకాయల రసం పిండి కలపి మరోసారి తిప్పాలి. ఇష్టమున్న వాళ్లు వీటితో పాటుగానే చిన్న బెల్లం ముక్కను కూడా వేసి మిక్సీ పట్టుకోవచ్చు. తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా, కారం కారంగా ఉండే ఈ చట్నీ చపాతీలు, పరాఠాలు, దోశల్లాంటి వాటికి సూపర్ కాంబినేషన్‌లా ఉంటుంది. బ్రెడ్ మీద రాసుకుని తిన్నా బాగుంటుంది.

Crime News
దిక్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక




## మార్కెట్‌లో ఎక్కడ బెస్ట్ డీల్‌కు దొరికితే అక్కడే చమురు కొంటాం

### యూఎస్ టారిఫ్‌లపై భారత్

రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లువిధించిన విషయం తెలిసిందే. అమెరికా తీరుపై రష్యాలోని భారత రాయబారి తాజాగా ఘాటుగా స్పందించారు. ఈ మేరకు అమెరికా నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. యూఎస్ టారిఫ్ ఆంక్షలపై మాస్కోలోని భారత రాయబారి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎక్కడ బెస్ట్ డీల్ ఉంటే అక్కడి నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుందని కుండబద్దలు కొట్టారు. 'టారిఫ్‌ల విషయంలో అమెరికా నిర్ణయం అన్యాయమైనది, అసమంజసం. ఇది ఫెయిర్ ట్రేడ్ రూల్స్‌ను అణచివేయడమే. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రత కల్పించడమే మా మొదటి ప్రాధాన్యం. దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్‌లో బెస్ట్ డీల్‌తో ఎక్కడ చవకగా దొరికితే అక్కడ నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుంది. ప్రస్తుతం అదే జరుగుతోంది. రష్యాతో భారత సహకారం కారణంగానే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు స్థిరంగా ఉన్నాయి' అని భారత రాయబారి స్పష్టం చేశారు.

## ట్రోల్‌తో ఇంధన సామర్థ్యం తగ్గొచ్చు

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి (బ్లెండెడ్ పెట్రోల్) వాహనాల్లో వినియోగించడంతో ఇంధన సామర్థ్యం 2-5 శాతం మేర తగ్గిపోవచ్చని వాహన పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు. కార్ల వేరియంట్ల ఆధారంగా ఇందులో కొద్దిగా తేడాలు ఉండొచ్చని భావిస్తున్నారు. ఇ20 ఇంధనం వాడకంతో వాహనాలపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తుండగా, వాహన రంగంలోని ప్రధాన కంపెనీల్లో పని చేస్తున్న ఇంజినీర్లు కొంత మంది స్పందించారు. ఇ20 రకానికి చెందని పాత వాహనాల్లో ఈ పెట్రోల్ వాడకంతో దీర్ఘకాలంలో గ్యాస్కెట్లు, ఇంధన రబ్బరు గొట్టాలు, పైపులు కోతకు గురవుతాయని వారు వెల్లడించారు. తక్షణం ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపారు.




# గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్

## పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2 లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది. అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. కంపెనీ ప్రకారం.. ఈ నియామకాలు ప్రధానంగా సప్లైచైన్, లాజిస్టిక్స్, లాస్ట్-మైల్ డెలివరీ వంటి విభాగాల్లో ఉండనున్నాయి. మొత్తం నియామకాల్లో 15 శాతం మంది మొదటి సారి ఉద్యోగంలో చేరుతున్న వారే. ప్యాకర్స్, పికర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ల కోసం నియామకాలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే మహిళలు, వికలాంగులు (పీడబ్ల్యూడీ), ఎల్జీబీటీక్యూఐఏ వర్గాల వారికి అధికంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ తన ప్రకటనలో వివరించింది.గుడ్‌న్యూస్ చెప్పిన ఫ్లిప్‌కార్ట్..

**పండుగ సీజన్‌లో కొత్తగా 2 లక్షలకుపైగా తాత్కాలిక ఉద్యోగాలు**

ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ శుభవార్త చెప్పింది. రానున్న పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు ప్రకటించింది. తన వార్షిక మెగా సేల్ 'ది బిగ్ బిలియన్ డేస్' కోసం దేశవ్యాప్తంగా కొత్తగా 2




లక్షలకు పైగా తాత్కాలిక ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించింది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత దసరా, దీపావళి ఇలా వరుస పండుగలు ఉన్నాయి. ఏటా పండుగల సీజన్‌లో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను ప్రకటిస్తుందన్న విషయం తెలిసిందే. పండుగ సీజన్‌లో తక్కువ ధరకే పలు వస్తువులను సేల్‌కు పెడుతుంది. దీంతో ఆ సమయంలో పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేసేందుకు మానవ వనరులు అవసరం ఏర్పడుతుంది. అందుకోసం ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా దేశవ్యాప్తంగా దాదాపు 28 రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 2.2 లక్షల సీజనల్ ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని యువతకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొంది. కంపెనీ ప్రకారం.. ఈ నియామకాలు ప్రధానంగా సప్లైచైన్, లాజిస్టిక్స్, లాస్ట్-మైల్ డెలివరీ వంటి విభాగాల్లో ఉండనున్నాయి. మొత్తం నియామకాల్లో 15 శాతం మంది మొదటి సారి ఉద్యోగంలో చేరుతున్న వారే. ప్యాకర్స్, పికర్స్, సార్టర్స్, డెలివరీ ఎగ్జిక్యూటివ్‌ల కోసం నియామకాలు జరగనున్నాయి. గతేడాదితో పోలిస్తే మహిళలు, వికలాంగులు (పీడబ్ల్యూడీ), ఎల్జీబీటీక్యూఐఏ వర్గాల వారికి అధికంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ తన ప్రకటనలో వివరించింది.

# సోషల్ మీడియా వ్యసనపరులు కావలెను

## ముంబయి సీఈవో షాకింగ్ ప్రకటన

ఒక కంపెనీ సీఈఓ ఇచ్చిన జాబ్ ఆఫర్ చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపేవారికి ఉద్యోగం ఇస్తామని తన ప్రకటనలో పేర్కొన్నారు. ముంబయిలోని మాంక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు విరాజ్‌సేథ్ ఈ జాబ్ ఆఫర్ చేశారు. "మాంక్-ఇలో పనిచేసేందుకు డూమ్ స్క్రోలర్స్ కావాలి. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ తాజా విషయాలపై అవగాహన కలిగిఉండాలి. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేవారు కనీసం ఆరు గంటలు ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌ను స్క్రోల్ చేయాలి. కంటెంట్ క్రియేటర్ కల్చర్‌లో నిమగ్నమై ఉండాలి. కంటెంట్ క్రియేటర్ల గురించి తెలిసిఉండాలి" అని చేయాల్సిన పని గురించి విరాజ్ లింక్డిన్, ఇన్‌స్టాగ్రాం స్టోరీస్‌లో పోస్టు పెట్టారు. అలాగే హిందీ, ఇంగ్లిష్‌లో నైపుణ్యం ఉండాలని, ఎక్సెల్ వాడకం తెలిసి ఉండాలని రాసుకొచ్చారు. ఇది ఫుల్‌టైం ఉద్యోగమని చెప్పారు. జీతం వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ ఉద్యోగ ప్రకటనపై నెట్టింట్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "నేను 19 గంటలు ఆన్‌లైన్‌లో ఉంటాను. అయితే నేను ఓవర్ క్వాలిఫైడా..?" అని ఫన్నీగా కామెంట్ పెట్టారు. "కాలం మారింది. సోషల్ మీడియా అధికంగా వాడటం గతంలో ప్రమాదకరం అనేవారు. ఇప్పుడు ఫుల్ టైమ్ జాబ్ లభిస్తోంది" అని ఇంకొకరు పోస్ట్ చేశారు. "ఎక్కువ టైం స్క్రీన్ చూస్తే ఇప్పుడు జీతం లభించనుంది" అంటూ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కువ సమయంలో ఫోన్ స్క్రీన్ స్క్రోల్ చేస్తూ గడిపేవారిని డూమ్ స్క్రోలర్ అని అంటారు. ముఖ్యంగా వారు స్క్రోల్ చేసే వాటిలో ప్రతికూల, ఆందోళన కలిగించే స్టోరీస్ ఉంటాయి. తర్వాత కాలంలో ఆ పదానికి అర్థం మారింది. ఎక్కువ సమయం స్క్రీన్ చూసేవారిని ఎవరినైనా డూమ్ స్క్రోలర్‌గా పిలుస్తున్నారు. (

# అమల్లోకి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు..!




జీఎస్టీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీఎస్టీలోని అత్యధిక పన్ను శ్లాబుల తొలగింపునకు ప్రతిపాదించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త పన్ను రేట్లు నవరాత్రికి ముందే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబర్ 22 నాటికి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులను అమలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. దీంతో 12, 28 శాతం స్లాబులను ఎత్తివేసి కేవలం 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ స్లాబుల కుదింపుపై వచ్చే నెల అంటే సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. ఈ సమావేశం తర్వాత కొత్త రేట్ల అమలుపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..




భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలున్నాయి. ఐటీ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లు జరిగాయి. దాంతో మార్కెట్లు వారంలో తొలిరోజు లాభపడ్డాయి. క్రితం సెషన్ తో పోలిస్తే సెన్సెక్స్ 81,501.06 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,364.86 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,799. 06 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 329.05 పాయింట్లు పెరిగి.. 81,635.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, మారుతి, టైటాన్ లాభపడ్డాయి.భారత్ ఎలక్ట్రానిక్స్, ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఐటీ ఇండెక్స్ 2.3శాతం పెరిగింది. రియాలిటీ ఇండెక్స్ 0.7శాతం వృద్ధిని నమోదు చేసింది. మెటల్ ఇండెక్స్ 0.6శాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో, దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూల లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. శుక్రవారం యూఎస్ మార్కెట్లు బాగా పెరిగాయి. సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు, యూఎస్‌లో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు దేశీయ మార్కెట్లో ఆశావాదం నెలకొందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు.

అవని

# రోజూ ఉసిరిక పొడిని ఇలా తినండి

చలికాలంలో ఉసిరికాయలు మనకు అధికంగా లభిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగానే చాలా మంది ఈ సీజన్‌లో లభించే ఉసిరికాయలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇవి అత్యంత పుల్లగా ఉంటాయి. కనుక వీటితో ఊరగాయలు, పచ్చళ్లు, పులిహోర వంటివి తయారు చేస్తుంటారు. అయితే వాస్తవానికి ఆయుర్వేదంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉసిరిని రోజూ తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. సాధారణ ఉసిరికాయలు మనకు కేవలం ఈ సీజన్‌లోనే లభిస్తాయి. కానీ ఉసిరిక పొడి మనకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలోనే రోజూ ఒక టీస్పూన్ ఉసిరిక పొడిని తింటుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీన్ని రాత్రి పూట ఒక టీస్పూన్ తేనెతో కలిపి తినవచ్చు. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

ఉసిరిక పొడిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు తగ్గిపోతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉసిరిక పొడిలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. అందువల్ల ఉసిరిక పొడిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను




తొలగించుకోవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

ఉసిరిక పొడిని రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఉసిరిక పొడిని తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఉసిరిక పొడి శరీరానికి చలువ చేస్తుంది. కనుక దీన్ని తీసుకుంటే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. గ్లూకోజ్ మెటబాలిజం మెరుగు పడుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఉసిరిక పొడిలో ఉండే క్రోమియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ నియంత్రణలో ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

ఉసిరిక పొడిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ శక్తి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. శరీరంలో కొవ్వు చేరదు. మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే చర్మానికి, శిరోజాలకు కూడా ఉసిరిక పొడి మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ను ఉత్పత్తి చేసేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. యవ్వనంగా ఉ ంటుంది. ముడతలు పడకుండా నిరోధించవచ్చు. చర్మం కాంతివంతంగా మారుతుంది. అలాగే జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం, శిరోజాలకు అప్లై చేసే వివిధ రకాల ప్యాక్‌లలోనూ ఉసిరిక పొడిని వాడవచ్చు. ఇలా ఉసిరిక పొడి మనకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# సౌందర్య సంరక్షణకూ 'తులసి'!



మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి అంటున్నారు నిపుణులు.

మొటిమలకు..

తులసి ఆకులను నీటిలో ఉ డికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుంది.

తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి.

తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..!**

ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకోసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది.

# ఈ చిన్న లడ్డూతో కొండంత ఆరోగ్యం!



శీతాకాలంలో అంజీర్ లడ్డూ మనకు ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. ఇది మన శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచేందుకు సహాయపడుతుంది. అలాగే రక్తహీనత , జీర్ణక్రియ , మలబద్ధకం , పేగు ఆరోగ్యం , కండరాల ఆరోగ్యం , బరువు నియంత్రణ , చర్మం, జుట్టు ఆరోగ్యానికి చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

ఈ లడ్డును పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడతారు . శీతాకాలంలో ఈ లడ్డూను రోజుకూ ఒకటి తినడం వల్ల ఇది మనల్ని అనేక వ్యాధుల భారీ నుంచి రక్షిస్తుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**అంజీర్ లడ్డు తయారీకి కావలసిన పదార్థాలు**

ఎండిన అంజూర పండ్లు - 1 కప్పు (10 నుండి 15 ముక్కలు)
తరిగిన ఖర్జూరాలు - 1 కప్పు
తరిగిన బాదం-కప్పు
జీడిపప్పు- కప్పు
పిస్తాపప్పులు - 2 టేబుల్ స్పూన్లు
వాల్‌నట్స్ - 2 టేబుల్ స్పూన్లు
నెయ్యి - 1 టేబుల్ స్పూన్
ఏలకుల పొడి-టీస్పూన్

అంజీర్ లడ్డు ఎలా తయారు చేయాలి

అంజీరా లడ్డూ తయారు చేసేకునేందుకు ముందుగా అంజీర్, ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కట్‌చేయండి. ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి నెయ్యి వేసి వేడి చేయాలి. తరువాత బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్ వేసి కాసేపు వేయించాలి.

తరువాత అదే పాన్ లో ముందుగా కట్‌చేసుకున్న అంజీర్ పండ్లు, ఖర్జూర ముక్కలు వేసి 4 నుండి 5 నిమిషాలు అవి మెత్తబడే వరకు ఉడికించాలి. తరువాత తరిగిన డ్రై ఫ్రూట్స్, ఏలకుల పొడి వేసి బాగా కలపాలి.

ఇప్పుడు స్టవ్ ఆఫ్ చేసి, మిశ్రమాన్ని కొద్దిగా చల్లారనివ్వండి, తర్వాత మీ చేతులకు నెయ్యి రాసుకుని చిన్న చిన్న లడ్డూల తయారు చేసుకోండి. మీకు ఇష్టమైతే, ఈ లడ్డులకు కాల్చిన నువ్వులు లేదా గసగసాలు జోడించవచ్చు.

ఎండిన అంజీర్, ఖర్జూరంతో తయారుచేసిన ఈ రుచికరమైన వంటకానికి చక్కెర లేదా బెల్లం అవసరం లేదు. బాదం, జీడిపప్పు, పిస్తాపప్పు, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్‌తో పాటు అంజీర్, ఖర్జూరం నిజమైన తీపి వీటికి రుచిని తెచ్చిపెడుతుంది. ఈ లడ్డులు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా.. మీకు తక్షన శక్తిని అందిస్తాయి.

పైన పేర్కొన్న అంశాలు నివేదికలు, ఇంటర్నెట్ నుంచి సేకరించిన వివరాల ఆధారంగా అందించబడినవి. వీటిపై మీకు ఏవైనా సందేహాలు ఉన్నా.. వీటిని మీరు ఉపయోగించాలనుకున్నా.. కచ్చితంగా వైద్యులను సంప్రదించండి.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# త్వరలో మార్కెట్లో మరో భారీ పతనం

## 'రిచ్ డ్యాడ్ పూర్ డాడ్' రచయిత రాబర్ట్ కియోసాకి హెచ్చరిక

ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ, భౌగోళిక పరిణామాల నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లు అతలాకుతలం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్ లో ఒడిదుడుకులపై రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తకర రచయిత ప్రముఖ ఇన్వెస్టింగ్ గురూ రాబర్ట్ కియోసాకి పెట్టుబడులపై మరోసారి హెచ్చరించారు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో భారీ క్రాష్ కాబోతోందని ఇలాంటి పరిస్థితుల్లో మిమ్మల్నీ ఆర్థికంగా కవాచాలుగా రక్షణ కల్పించేవి వెండి, బంగారం, వంటి విలువైన లోహాలు, బిట్ కాయిన్, ఎథేరియం వంటి క్రిప్టోకరెన్సీలు అండగా నిలుస్తాయన్నారు. ఈ మేరకు ఆయన తాజాగా ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. కాగా కియోసాకి ఇలా హెచ్చరించడం ఇదే తొలిసారి కాదు. గతంలో 2025 ఫిబ్రవరిలో కూడా ఇలాగే చరిత్రలో అతి పెద్ద స్టాక్ మార్కెట్ క్రాష్ రాబోతోందని అంచనావేశారు. కాగా రాబర్ట్ కియోసాకి పోస్టులపై కొంత మంది నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. గత 15 ఏళ్లుగా మరో ప్రమాదం రాబోతోందని కియోసాకి అంచనా వేస్తూనే ఉన్నారని ఒక నెటిజన్ కామెంట్ చేయగా మరో నెటిజన్ స్పందిస్తూ కియోసాకి టైమ్ లైన్‌లో చూసిన ప్రతిసారి మార్కెట్ల క్రాష్ అంటూ మాట్లాడుతారని విమర్శిస్తున్నారు.

# అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు




అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ, స్టేట్ జీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ GST (IGST) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళ్లు మాత్రం తగ్గాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్-అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం. భారత జీఎస్టీ వ్యవస్థ 2024-25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి. దాంతో అదనంగా రూ.20లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం జీఎస్టీ వసూళ్లు పెరిగేందుకు కారణమని వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో సాగుతున్నాయనేందుకు ఇది సానుకూలమని సూచికని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ పేర్కొన్నారు.




# అక్టోబర్‌లో రికార్డు స్థాయికి యూపీఐ లావాదేవీలు

పండుగ సీజన్ కావడంతో అక్టోబర్ నెలలో డిజిటల్ చెల్లింపులు సరికొత్త శిఖరాలకు చేరు కున్నాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలు మునుపెన్నడూ లేనంతగా పెరిగి ఆల్-టైమ్ రికార్డులను సృష్టించాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా జరిగిన లావాదేవీలు 20.70 బిలియన్లుగా నమోదైంది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. విలువ పరంగా చూస్తే అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. ఇక రోజువారీ లావాదేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది (668 మిలియన్లు). ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం. ఇక గతనెల యూపీఐ ద్వారా రూ.24.90 లక్షల కోట్ల లావాదేవీలు నమోదైన విషయం తెలిసిందే. సెప్టెంబర్‌లో రోజూవారీ లావాదేవీల విలువ సగటున రూ.82,991 కోట్లుగా (654 మిలియన్లు) ఉంది. 2016లో సాధారణంగా ప్రారంభమైన యూపీఐ చెల్లింపులు ఇప్పుడు తారాస్థాయికి చేరాయి. 2017 జూన్‌లో యూపీఐ లావాదేవీల రోజువారీ సగటు 3.5 లక్షలుగా ఉండగా.. ఈ ఏడాది అవి ఆల్‌టైమ్ రికార్డుకు చేరాయి.




# అమెజాన్‌లో లేఆఫ్స్

## అర్ధరాత్రి టైం మెయిల్స్

అమెరికా టెక్ దిగ్గజ సంస్థల్లో ఒకటైన అమెజాన్ భారీగా ఉ ద్యోగులను లేఆఫ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జరుగుతున్న తొలగింపులు ఉద్యోగులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఏళ్లుగా కంపెనీలో పనిచేస్తూ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తొలగింపుల్లో ఇళ్లకు పంపటంపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా తనను లేఆఫ్ చేసిన విధానం గురించి ఒక ఉద్యోగి బ్లైండ్ ఫ్లాట్ ఫారంలో పంచుకున్నాడు. ఇప్పటికే తాను వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కుదరక తన పాపతో సమయం గడపలేకపోతున్నానని అదే సమయంలో కంపెనీ తనను ఫైర్ చేసినట్లు చెప్పిందని ఆయన చెప్పారు. కంపెనీలో నాలుగేళ్లుగా కష్టపడి పనిచేస్తున్నానని.. కానీ ఇలాంటి పరిస్థితి వస్తుందని తెల్లవారుజామున 5 గంటలకు ఇలాంటి పోస్ట్ ఒకటి పెడతానని కలలో కూడా అనుకోలేదన్నాడు. తాను పనిలో ప్రతిరోజూ అత్యుత్తమ పనితీరును కనబరిచినట్లు ఆ ఉద్యోగి తన పోస్టులో చెప్పాడు. వాస్తవానికి తానే కొన్నాళ్లుగా కంపెనీని విడిచిపెట్టాలని అనుకుంటున్నానని.. అదే సమయంలో ఊహించని మెరుపులా లేఆఫ్ అయ్యాయని చెప్పుకొచ్చాడు. తనకు తెల్లవారుజాము 2 గంటల సమయంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు ఒక మెయిల్ అధికారికంగా అందిందని.. కార్పొరేట్ ప్రపంచంలో భవిశా ఇలాగే ఉంటుందేమో అంటూ పోస్ట్ పెట్టాడు. దేవుడే కావాలని ఈ చిన్న బ్రేక్ ఇచ్చి ఉండొచ్చని అన్నాడు. దీని కంటే మంచి భవిష్యత్తు ముందుందనే ఆశతో ముందుకెళ్లబోతున్నట్లు తన పోస్టులో చెప్పాడు.

అమెరికాకు చెందిన అమెజాన్ ప్రపంచ వ్యాప్తంగా 14వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భారతీయ ఉద్యోగుల సంఖ్య 800 వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇప్పటికే చాలా మందికి పింక్ స్లిప్ అంటే లేఆఫ్ కి సంబంధించిన మెయిల్స్ పంపబడినట్లు వెల్లడైంది. రిటైల్ బిజినెస్ యూనిట్, రోబోటిక్స్ అండ్ డివైజెస్ వంటి విభాగాలతో పాటు మరికొందరు ప్రభావితం అవుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది ఉద్యోగులకు కంపెనీ యాక్సెస్ నిలిపివేసినట్లు కూడా కొందరు షేర్ చేస్తున్నారు. అమెజాన్ వీడియో డిపార్ట్మెంట్ ఉద్యోగులు కూడా ప్రభావితం అవనున్నట్లు తేలింది. కంపెనీ మాత్రం అధికారికంగా తొలగింపులపై ప్రకటన చేయలేదు ఇప్పటి వరకు.

# జియోమార్ట్‌లో ఐఫోన్‌పై భారీ తగ్గింపు!

యాపిల్ హాలిడే సేల్‌ను మిస్ అయ్యారా? ఆందోళన అవసరం లేదు. జియోమార్ట్ ఇప్పుడు ఐఫోన్ ప్రేమికుల కోసం అత్యంత లాభదాయకమైన ఆఫర్ తీసుకువచ్చింది. ఐఫోన్ 16 ప్లస్ (128బీజీ)మోడల్ ఇప్పుడు జియోమార్ట్‌లో కేవలం రూ.65,990లకే లభిస్తోంది. ఐఫోన్ 16 ప్లస్ 128బీజీ వేరియంట్ అసలు ధర రూ.89,900 కాగా నేరుగా రూ. 23,910 తగ్గింపు అందిస్తోంది. అదనంగా ఎస్‌బీఐ కో-బ్రాండెడ్ ప్లాటినం క్రెడిట్ కార్డు ద్వారా ఈఎంఐ లావాదేవీలపై 5 క్యాష్ బ్యాక్ (రూ.1,000 వరకు) లభిస్తుంది. తద్వారా ఫోన్ ధర రూ.64,990 లకు తగ్గుతుంది. అంతేకాకుండా పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా మరింత అదనపు తగ్గింపు పొందవచ్చు. యాపిల్ అధికారికంగా ఐఫోన్ 17 విడుదల నేపథ్యంలో ఐఫోన్ 16 సిరీస్ ధరను తగ్గించినప్పటికీ, జియోమార్ట్ ధరలు అధికారిక స్టోర్ సవరించిన ధర రూ.79,900 కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి.



# తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్శాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# ‘మహా’ కూటమి నిలిచి, గెలిచేనా?



దేశంలో రెండో అతిపెద్ద రాష్ట్రం బీహార్ అసెంబ్లీ 18వ ఎన్నికల ప్రచారం రెండు ప్రధాన కూటముల మధ్య నువ్వానేనా అన్నట్టు సాగుతున్నది. ఇప్పటికే 17 సంవత్సరాలకు పైగా పాలక ఎన్డీయే (జేడీయూ, బీజేపీ కూటమి) ముఖ్యమంత్రిగా ఉన్న జేడీయూ నేత నితీశ్ కుమార్ నవంబర్ 6, 11వ తేదీలలో పోలింగ్ జరిగే శాసనసభ ఎన్నికల్లో గెలిచి పదోసారి సీఎం గద్దెనెక్కాలని ఆశపడుతున్నారు. మరోపక్క ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇతర పార్టీలతో కూడిన మహాఘట్ బంధన్ నేత, ఆర్జేడీ స్థాపకుడు లాలూ ప్రసాద్ చిన్న కొడుకు తేజస్వీ ప్రసాద్ యాదవ్ తన కూటమి విజయం సాధిస్తే మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. 2000 మార్చిలో బీజేపీ–జేడీయూ కూటమి నేతగా నితీశ్ మొదటిసారి సీఎం పదవి చేపట్టారు. తర్వాత 2005 నుంచి 2014 వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగారు. అనంతరం రెండుసార్లు ఎన్డీయే నుంచి వెలుపలికి వచ్చి ఆర్జేడీ, దాని మిత్రపక్షాలతో కలిసి (2015–2017, 2022–2024 జనవరి వరకు) నితీశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా బీజేపీ, ఆర్జేడీలతో వివిధ సమయాల్లో జట్టుకట్టిన జేడీయూ నేతకు ఇవే చివరి ఎన్నికలుగా భావిస్తున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడవుతాయి. ఎన్నికలకు కొద్ది నెలల ముందు జరిగిన అనేక సర్వేలు ఎన్డీయే కూటమికి విజయావకాశాలు ఉన్నాయని అంచనావేశాయి. కొన్ని సర్వేలు రెండు కూటముల మధ్య హోరాహోరీ పోటీ ఉన్నట్టు జోస్యం చెప్పాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే, మహా ఘట్‌బంధన్ మధ్య ఓట్ల శాతంలో తేడా అతి స్వల్పం కావడంతో ఈసారి విజయం ఏ కూటమిదో కచ్చితంగా అంచనా వేయడం కష్టమే. అయితే, 2005 ఎన్నికల నుంచీ దాదాపు 20 ఏండ్లుగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న కారణంగా నితీశ్ కుమార్ సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తాను సీఎం పదవిలో కొనసాగడానికి ఉపకరించే కూటమిని అసెంబ్లీ ఎన్నికల ముందు చక్కగా గుర్తించే సామర్థ్యం ‘సుశాసన్ బాబు’గా పేరుమోసిన ఈ జేడీయూ నేతకు ఉంది. అందుకే 2015 ఎన్నికల్లో ఆర్జేడీ, దాని మిత్రపక్షాలతో చేతులు కలిపి సాధించిన విజయంతో నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. తిరిగి 2020 అసెంబ్లీ ఎన్నికలకు మూడేండ్ల ముందు 2017లో ‘మహా’ కూటమికి చెల్లుచీటీలు ఇచ్చి బీజేపీతో చేతులు కలిపారు. అయితే, నితీశ్‌పై ఆగ్రహంతో లోక్‌జన్ శక్తి (ఆర్వీ) నేత చిరాగ్ పాశ్వాన్ జేడీయూ పోటీలో ఉన్న స్థానాల్లో కిందటి ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దించారు. ఫలితంగా 2020 శాసనసభ ఎన్నికల్లో జేడీయూ బలం 71 నుంచి 43కు దిగజారింది. బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 74కు పెరిగింది. అప్పటి నుంచీ బీహార్ ఎన్డీయే సర్కారులో పెత్తనం బీజేపీ చేతుల్లోకి పోయింది. 2022లో మరోసారి జేడీయూ సీఎం పాత మిత్రపక్షమైన మహా కూటమిలో చేరి లోక్‌సభ ఎన్నికలకు కొన్ని నెలల ముందు వరకూ (2024 జనవరి) కొనసాగారు. కిందటి పార్లమెంటు ఎన్నికల ముందు ఎన్డీయేలో చేరి తొమ్మిదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అలాగే, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 110, జేడీయూ 115 స్థానాలకు పోటీచేశాయి. కానీ, 2025 ఎన్నికల్లో రెండు పార్టీలూ 101 సీట్ల చొప్పున సమానంగా పోటీచేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో జేడీయూ బలం తగ్గిపోయి, ఎన్డీయేకు మెజారిటీ వస్తే నితీశ్ కుమార్‌కు పదోసారి ముఖ్యమంత్రి పదవి దక్కకపోవచ్చు. ఈ మధ్య ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్డీయే కూటమి నేత నితీశ్ కుమారేనని ప్రధాని మోదీ పరోక్షంగా ప్రకటించారు. కానీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాత్రం ఎన్నికల తర్వాతే ఎన్డీయే సీఎం ఎవరో నిర్ణయిస్తామని సూచనప్రాయంగా తెలిపారు. చిరాగ్ పాశ్వాన్ పార్టీకి 29 సీట్లు కేటాయించగా, మరో రెండు చిన్న భాగస్వామ్యపక్షాలైన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం), హిందూస్తానీ ఆవామ్ మోర్చా (హెచ్ఏఎం)లకు ఆరేసి స్థానాలను ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని మహా ఘట్‌బంధన్ విజయం తథ్యమని వేసిన అంచనాలను కాంగ్రెస్ అత్యాశ, అసమర్థత దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. రెండు నెలల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ జరిపిన ‘ఓట్ అధికార్ యాత్ర’తో పార్టీ బలోపేతమైందనే భ్రమలు హస్తం పార్టీకి శాపంలా మారాయి. కిందటి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 27 శాతం స్ట్రయిక్ రేట్‌తో మహాకూటమి కొంపముంచింది కాంగ్రెస్. ఈ ఎన్నికల్లో మిత్రపక్షాలతో కొద్ది స్థానాల్లో పోటీపడుతున్న ఈ పార్టీ గతంలో మాదిరిగానే 20లోపు సీట్లకే పరిమితమవుతుందని భావిస్తున్నారు. 1995 ఎన్నికల తర్వాత ఏ ఎన్నికల్లోనూ కనీసం 35 సీట్లయినా దక్కించుకోలేని కాంగ్రెస్ బలహీనతే తేజస్వీ యాదవ్ విజయానికి ప్రధాన అడ్డంకి అవుతుందని ఎన్నికల విశ్లేషకుల అంచనా. ఈ ఏడాది ఆరంభంలో బీహార్ పార్టీ ఇన్‌చార్జిగా కర్ణాటకకు చెందిన పూర్వ కార్పొరేట్ కన్సల్టెంట్ కృష్ణ అల్లవారును కాంగ్రెస్ హైకమాండ్ నియమించడంతో మహా కూటమిలో సంక్షోభానికి పునాదులు పడ్డాయి. అరవైకి పైగా సీట్లలో తమ పార్టీ పోటీచేయాలనే ఆయన మంకు పట్టుదల వల్ల ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర విభేదాలు, కూటమిలో సంక్షోభం తలెత్తాయి. చివరికి ప్రమాదాన్ని ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ హైకమాండ్ మొన్నీమధ్య రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్‌ను ఆగమేఘాల మీద పట్నా పంపించి తేజస్వీతో రాజీ చేసుకుంది. అయితే, ‘తేజస్వీ ప్రాణ్’ పేరుతో రూపొందించిన మహా కూటమి ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమానికి రాహుల్‌గాంధీ రాకపోవడం ఈ ఎన్నికలపై హస్తం పార్టీకి ఏ మాత్రం శ్రద్ధ లేదని రుజువు చేస్తున్నది. ఈ ఎన్నికల్లో మహాఘట్ బంధన్ మెజారిటీ సీట్లు గెలుచుకోకపోతే దానికి కాంగ్రెస్సే కారణమని చెప్పక తప్పదు. బీహార్ మహిళలకు మేలు చేసే ముఖ్యమంత్రి మహిళా ఉపాధి యోజనను ఎన్డీయే సర్కారు సెప్టెంబర్‌లో ప్రకటించింది. ఈ పథకం కింద ఇప్పటికే రూ.10,000 చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో నితీశ్ ప్రభుత్వం జమ చేసింది. దీనికి పోటీగా తమ కూటమి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆర్జేడీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. అంతేగాక బీహార్‌లో కోట్లాది మంది ఆడబిడ్డల సంక్షేమానికి నిరంతరం పాటుపడే 1.40 లక్షల మంది జీవికా దీదీల వేతనాలు పెంచి, వారి ఉద్యోగాలు పర్మనెంట్ చేస్తామని కూడా మహా కూటమి ప్రకటించింది. రాష్ట్రం నుంచి కార్మికుల వలసలు నిరంతరాయంగా కొనసాగడం, నిరుద్యోగం వంటి సమస్యలు యువతను బాధిస్తున్నాయి. ఎన్డీయే గనుక ఎన్నికల్లో ఓడిపోతే దానికి ప్రధాన కారణం నిరుద్యోగమే అవుతుందని భావిస్తున్నారు. అంతేగాక జనాభాలో 15 శాతం వరకూ ఉన్న యాదవులు మాత్రమే ఆర్జేడీ పాలనలో ఎక్కువ లబ్ధి పొందారనే భావన జనంలో బలంగా ఉంది.

## తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

### క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి,నవంబర్1 : శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు




### ముంబైకి దారిమళ్లించిన పైలట్


హైదరాబాద్,నవంబర్1 : ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ

యాదగిరిగుట్ట : కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వ రాలయాలు, పాతబస్‌ఈ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.




ఆధ్యాత్మికం





# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమంది స్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.




# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.



# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?


రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం. కాబట్టి, త్రివిక్రమ్-రామ్ చరణ్ సినిమా ప్రస్తుతానికి ఆగిపోయింది. భవిష్యత్తులో ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చినప్పటికీ, అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టినట్లు- తెలుస్తోంది.






# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.



# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు.



# అమితాబ్ వర్క్ హాలిక్

## 2 గంటల్లోనే యాడ్ ఫిలిం పూర్తి చేశా

అమితాబ్ బచ్చన్ 82 ఏళ్ల వయసులోనూ చలాకీగా చురుకుగా ఉంటారు. పని ఉంటే ఠక్కున పూర్తి చేస్తారు. సినిమా షూటింగ్‌లు కూడా ఇలాగే పూర్తి చేస్తారు. తన డైలీ లైఫ్ ÷-టసైల్‌ను తెలియజేస్తూ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్ చేశానని చెప్పారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కారం చేశాడని అన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని ఆయన పేర్కొన్నారు. పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్‌ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్‌లో నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కారం చేశారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమా పైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్స్ చేస్తున్నా అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని ఆయన రాసుకొచ్చారు. ఈ వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com